# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 03 జులై, 2024 | పేజీలు : 04


## మహిళా బాధితులకు సత్వర సేవలు అందించాలి

### అడిషనల్ డిసిపి మల్లారెడ్డి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్,భరోసా సెంటర్‌ను అడిషనల్ డిసిపి ఎస్ మల్లారెడ్డి మంగళవారం సందర్శించి,ఎలాంటి అలసత్వం లేకుండా మహిళా బాధితులకు సత్వర సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల దరఖాస్తులపై వెంటనే స్పందించాలని,ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని,మహిళల రక్షణకు పెద్ద పీట వేయాలని తెలిపారు.ప్రతి దరఖాస్తుపై అన్ని కోణాలలో పరిశీలించి కాపురాలను నిలబెట్టే విధంగా కౌన్సిలింగ్ ఉండాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్,స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్,షిటీమ్ ద్వారా బాలికలకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లవేళాలా అందుబాటులో ఉండి మహిళలకు,పిల్లలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి మధు,మహిళా సోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



### కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాజవరం కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మాట్లాడారు. చిల్పూర్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలను అకస్మికంగా పరిశీలించి పదవ తరగతి విద్యార్థుల మేధాశక్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు 10 జిపిఎ సాధించి పాఠశాలలకు పేరు తేవాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. మల్కాపూర్‌లోని పిహెచ్‌సిని తనికీ చేశారు. వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పారిశుద్య సమస్యల పట్ల జాగ్రత్తలు పాటించాలని, ఓపి పెంచేందుకు కృషి చేయాలని, డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించే రక్త పరీక్షల నమూనాలను అత్యధికంగా సేకరిస్తూ నిరుపేదలకు ఆర్థిక భారాన్ని తగ్గించాలన్నారు. గర్భిణీలు ప్రభుత్వ హాస్పటల్‌లోనే ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. మల్కాపూర్‌లో స్టాఫ్ నర్సు లేనందున వెంటనే డిప్యూటేషన్‌పై స్టాఫ్ నర్సును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సి పరిధిలో మొక్కల్ని నాటి ఆహ్లాదంగా ఉంచాలన్నారు. చిన్న పెండ్యాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలా చిల్పూర్‌లో విస్తృత పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖాదికారి హరీష్, డిఈఓ రాము తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడే అధికారులు వద్దు



### 46 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్ఎ కడియం శ్రీహరి

**ప్రజాపక్షం / వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చివరి మండలసర్వ సభ్య సమావేశానికి ముఖ్యఅథిధిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు గతప్రభుత్వంలో ఏం జరిగిందో అవసరంలేదు ప్రస్తుతం స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో కాని వేలేరు మండలంలో కాని ఎవ్వరైనా ప్రభుత్వఅధికారులు అవినీతికి పాల్పడినా, పార్టీ పేరుతో కార్యకర్తలు కడియం శ్రీహరి పేరు చెప్పుకొని అరాచకాలకు పాల్పడినా అలాంటి వారిని నాదృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండకేంద్రంలోని గురుకుల పాఠశాల, కస్తూర్భాగాంధి పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమేకాకుండా పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలోని రైతువేధికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 46 మందికి 46,5,336 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్యసమావేశంలో పాల్గొని వివిధ శాఖలకు సంబందించిన నివేదికల జాబితను పరిశీలించిన అనంతరం ఎంపిపి,జడ్‌పిటిసి,ఎంపిటిసిల పదవీకాలం పూర్తవ్వడంతో వారికి సన్మానం చేసి మాట్లాడుతూ వేలేరు నూతన మండల ఏర్పాటులో భాగంగా గత ప్రభుత్వంలో మండలాభివృద్ధి ఏం జరిగిందో అవసరం లేదు ప్రస్తుతం మండల అభివృద్ధి కోసం అహర్నిశలు పాల్పడే ప్రభుత్వ అధికారులు కావాలి అవినీతికి పాల్పడే ఏఒక్క అధికారి కాని, కార్యకర్త గురించి కాని తెలిసినా అలాంటివారిని ఊపేక్షించేది లేదని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ఎ కడియం శ్రీహరి,ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి,జడ్‌పిటిసి చాడ సరిత,వైస్ ఎంపిపి సంపత్,కోఆప్షన్‌సభ్యుడు జాని,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎంఆర్ఒ కోమి,ఎంపిఒ విమల,కాంగ్రేస్ పార్టీశ్రేణులు కార్యకలు,ఎంపిటిసిలు తదితరలు పాల్గొన్నారు.

## గ్రామాలలో వెలుగని వీధి దీపాలు



### భయాంధోళనలో ప్రజలు పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం / చెన్నారావుపేట :** గ్రామాల్లో రాత్రి పూట వెలుగు కోసం ఏర్పాటు చేసిన వీధి దీపాలు వెలుగునివ్వక పోవడంలో మొబైల్ వెలుతురు సహాయం ప్రజలు గ్రామాల్లో తిరగాల్సిన దుస్థితి ఏర్పాడింది . వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని పదహారుచింతల్‌తండలో 300 మందికి పైగ జనాబా కలిగి ఉన్నారు . ఈఈఎస్ఎల్ పథకంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వీధి ధీపాలు అమర్చి ప్రజలు వీధి దీపాల సౌకర్యం కల్పించింది . వాటిని నిర్వహణ బాద్యత చూడల్సిన గ్రామపంచాయితి పట్టించుకోక పోవడంతో రిపేర్‌కు వచ్చినాయని గ్రామస్తులు చెబుతున్నారు . ప్రదానంగా ప్రదాన కాలనీల్లో విధ్యుత్తు వీధి ధీపాలు అమర్చకుండా ఉన్నరని గిరిజన ప్రజలు అరోపిస్తున్నారు . వాటిన సరి చేయక పోవడంతో గ్రామంలో కాలి నడకన వెల్లుతున్న ప్రజలు విష పురుగులు ,విధి కుక్కలు ఎక్కడ ఉన్నాయో అనే భయంతో బిక్కు బిక్కున మొబైల్ లైట్ సహాయంతో గ్రామాల్లో అవసరాలు తిర్చుకుంటున్నమని అవేధన వ్యక్తం చేస్తున్నారు . అసలే వర్షా కాలం ప్రారంభమై గ్రామాల్లో చిత్తడి ఏర్పాడి విష సర్పాలకు నిలయంగా మారయాని గిరిజనులు వాపొతున్నారు . గ్రామ ,మండల స్థాయి అధికారులు మాత్రం వీధి దీపాలు ఏర్పాటు మాత్రం పట్టించుకోవడం లేదని ,కనీసం గ్రామ సర్పంచి ఉన్న పట్టించుకునే వాడని చెబుతున్నారు . ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పరిపాలన అస్థవ్యస్తంగా తయారైందని ప్రజలు విమర్శలు చేస్తున్నారు . ఇప్పటికైన సంబంధిత అధికారులు గ్రామాల్లో పర్యటించి వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు గ్రామ పంచాయతి సిబ్బంది ఆధేశాలు చేయాలని గిరిజనులు కోరుతున్నారు .

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విస్తృత పర్యటనలో భాగంగా మండలంలోని మెట్ పల్లి, కాళేశ్వరం ఎస్సీ కాలని లోని మండల పరిషత్ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. పెండింగు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి కొద్ది సేపు చిన్నారులతో ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందించే పోషక పదార్థాలు పరిశీలించి బాలామృతం ప్యాకెట్లను బాలింత మహిళకు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాళేశ్వరం నుండి కుంట్లం గ్రామానికి వెళ్లే రహదారిని పరిశీలించారు. రహదారి వెంట పాడైపోయిన సుమారు 5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయాన్ని సిద్ధం చేయాలని సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్, డిఈ సాయిలు, ఏఈ రవీందర్ సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధిలో కుంటుపడిందని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 15 ఏళ్ల పాటు ఎలాంటి అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్లను పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని కార్యకర్తలందరు సమన్వయంతో, ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు జలగం కుమార్, బైరు భార్గవ్, ఎ రాఘవరావు, గోనె మహేందర్‌రెడ్డి, ఆది నారాయణ, గాదెపాక భాస్కర్, కమ్మగాని నాగయ్య, భాస్కర్ నాయక్, హరీష్, మణెమ్మ, బైకాని ఐలేష్, పోగు శ్రీనివాస్, పుల్లయ్య, చంద్రయ్య, సోమేశ్వర్, బాలరాజు, భాస్కర్, రమేష్, సంపత్, సోమయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, యాక సోమయ్య, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని అక్రమంగా పట్టా చేసుకుని అమ్ముకున్నారు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలోని తన భూమిని తన తమ్ముడు అక్రమంగా పట్టా చేసుకుని కబ్జా చేశారంటూ బాధితుడు పోరెడ్డి ఎలేందర్‌రెడ్డి అనే వ్యక్తి ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 798/బి, 756/ఎ+బి, 889/డిలో మొత్తం 1ఎకరం 5 గుంటల వ్యవసాయ భూమిని పోరెడ్డి భూపాల్‌రెడ్డి తప్పుడు ఆధారాలతో పట్టా చేసుకుని అమ్మడం జరిగిందన్నారు. తన తల్లిదండ్రుల పేరు మీదున్న 1ఎకరం 5 గుంటల భూమిని తన తమ్ముడైన భూపాల్‌రెడ్డి అక్రమంగా 2019 సంవత్సరంలో అప్పటి ఆర్ఐ సహకారంతో తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకుని వేరేవారికి కూడా అమ్మాడన్నారు. తహాశిల్దార్‌కు ఈ సమస్యను తీసుకెళ్లినా తనకు న్యాయం జరుగడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తన భూమి తనకు దక్కేలా చూడాలని కోరారు.



## గీత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** కలు పారే తాటిచెట్లను నరికిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరులోని భూస్వామి నరికిన తాటిచెట్లను పరిశీలించి గీత కార్మికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గీత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, మీకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని భరోసా ఇచ్చారు. కల్లు పారే తాటి



చెట్లను ఎవరు నరికినా సహించేది లేదన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకొని గీత కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. తాటిచెట్లను నరికిన వారిని స్టేషన్‌కు పిలిచి మందలించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

**ఎక్సైజ్ అధికారులను మందలించిన ఎమ్మెల్యే**

మండలంలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎక్సైజ్ అధికారులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఫోన్‌లో మందలించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. పక్షం రోజుల్లో ఆత్మకూరు మండలంలో గుడుంబా అమ్మకాలు జరుగకుండా పూర్తిస్థాయిలో నిషేదించాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులను హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ వారు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ఎనిమిది, తొమ్మిదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి కవితలు, పోస్టర్ తయారీ పోటీలను, పర్యావరణ అవగాహన ఉత్సవాలను మంగళవారం నిర్వహించారు. వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుండి 167 మంది విద్యార్థులు, 42 మంది పాఠశాలల ఎన్జీసి ఇన్‌చార్జి టీచర్లు హాజరయ్యారు. భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోగలగడం అనే శీర్షికపై అద్భుతమైన పోస్టర్లు సందేశాత్మకమైన కవితలను స్వయంగా చిన్నారులు చేతులతో కళాత్మకంగా రూపొందించారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సమావేశానికి డిఈఓ వాసంతి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పర్యావరణం పట్ల సరైన




దృక్పధాన్ని కలిగి ఉండి వారి పాఠశాలల్లో ఇంటి వద్ద పాటిస్తూ ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కవితల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగాల్లో కొమ్మెర అక్షిత(జడ్పిహెచ్ఎస్ లింగాపురం), ఎ వర్షిణి(జడ్పిహెచ్ఎస్ తొగర్రాయి), ఎ రూపిక(జడ్పిహెచ్ఎస్ బొల్లికుంట), పోస్టర్ తయారీలో ఎం శ్రీనిధి(సిద్దార్థ హైస్కూల్), సార ఐమన్(కిడ్డి క్యాప్ హైస్కూల్), సిహెచ్ ద్రాక్షాయని(జడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి) విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంభునిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, న్యాయ నిర్ణేతలు శ్రీనివాసులు, సుమలత, ఈశ్వరయ్య, రాజు, రిసోర్స్ పర్సన్లు సురేష్‌బాబు, కృష్ణ, రాజు, వాసు, శ్రవణ్, పరమేశ్వర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపురంలో గ్రామ సదస్సు కార్యక్రమం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల సహకారంతో పరిష్కరించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల ఆదేశానుసారం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో గ్రామసదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, నీటి సమస్య, కొత్తగా పైప్‌లైన్ వేయడం, గేట్వాల్ రిపేర్ చేయడం, స్ట్రీట్ లైట్స్ మార్చడం, కొత్తగా సీసీ రోడ్డు వేయడం, సైడ్ కాలువలు, అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ పనులను, తదితర సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలకు తెలియజేసి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమ నరసయ్య, పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి అంజయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్‌రెడ్డి, నర్సింగపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పల రంగయ్య, యువజన నాయకులు ఎం శ్రీనివాస్, గ్రామ సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 4న ఎల్‌బి కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** నగరంలోని చారిత్రక ప్రసిద్ధి చెందిన ఎల్‌బీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఈనెల 4న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డీహెచ్‌రావు తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గౌరవ అతిథులుగా మంత్రులు సీతక్క, కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కళాశాల ఛైర్మన్ నిరంజన్‌తోపాటు పలువురు అతిథులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి పోలీస్‌స్టేషన్ సందర్శించిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్



**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ మంగళవారం ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ స్టేషన్‌లోని ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి వాటిని పరిష్కరించాలని సూచించారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో అన్ని రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. కొత్త చట్టాల గురించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆన్‌లైన్‌లో వచ్చే ఇబ్బందులు ఏమైనా ఉంటే అధికారులకు వెంటనే తెలియచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సాగుచేసే రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతుబంధును సాగుచేసే రైతులందరికి వర్తింపచేయాలని మండల రైతులు అన్నారు. మంగళవారం రైతు భరోసా, రైతుబంధు పథకంపై మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశాన్ని పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసాపై సూచనలు చేయడం, రైతులు తెలిపిన విధంగా నివేధిక తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. రైతు బంధు పథకం 10 ఎకరాల వరకు అందేవిధంగా చూడాలని, రైతుభీమా 80 సంవత్సరాల వరకు పెంచాని రైతులు కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సుదర్శన్, జెడ్పీటీసీ పులివెందుల బేబి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ అదికారి చంద్రన్ కుమార్, డైరక్టర్లు కొత్త సాంబరాజు, గద్దం రాజు, నాగరాజు, సిబ్బంది భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** గుర్తు తెలియని ట్రైన్ నుండి జారి పడి మంగళవారం వ్యక్తి మృతి చెందడం జరిగిందని జీఆర్పీ పోలీసులు తెలిపారు. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లిఇప్పగూడెం రైల్వే స్టేషన్ మధ్యలో దిగువ లైన్ పక్కన గుర్తు తెలియని ట్రైన్ నుండి జారి పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన రెడ్డి నాగేశ్వర్ రావు (55) అనే వ్యక్తి మృతిచెందాడన్నారు. అతను డ్రైవర్‌గా పనిచేస్తున్నాడన్నారు. మృతుని వద్ద లభించిన డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా అతడిని గుర్తించడం జరిగిందన్నారు.

## రైతుల అభిప్రాయం మేరకు రైతు భరోసా

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** రైతు భరోసా పథకంపై రైతులు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని హన్మకొండ జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం హసన్‌పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటీ ఛైర్మన్ బిల్లా ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ సమావేశంలో ముఖ్యఅతిథిగా నాగేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడుతూ.. రైతులు రైతు భరోసా పథకంపై తెలిపిన అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియచేస్తామని సంఘంలోని రైతులు సొసైటీ సేవలను పొంది సంఘాభివృద్ధికి రైతు అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమావేశంలో రైతులందరూ వారి అభిప్రాయాలను తెలిపారు. మెజార్టీ రైతులు 10 ఎకరాల సాగు భూమికి రైతు భరోసా పథకం వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే వారికి, ప్రభుత్వ ఉద్యోగులకు, లాభదాయకమైన రాజ్యాంగ పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు రైతు భరోసా ఇవ్వొద్దన్నారు. సాగుకు పనికి రాని భూములు, గుట్టలు, వాగులు, రోడ్లు, నిర్మాణంలో పోయిన స్థలాలకు, కెనాల్ పరిధిలో పోయిన స్థలాలకు, రైల్వే లైన్ల కింద పోయిన భూములకు, ఇంటి నిర్మాణం జరిగిన తరువాత ఉన్న



స్థలాలకు, రియల్ ఎస్టేట్ లే ఔట్లకు, నాన్ లే ఔట్లకు రైతు భరోసా పథకం ఇవ్వొద్దన్నారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఏఈఓ కల్ప, సొసైటీ డైరెక్టర్లు వీసం కరుణాకర్‌రెడ్డి, వెల్దండి రమేశ్, బండ రవీందర్‌రెడ్డి, మెట్టు జానకి, బుర్ర చేరాలు, చెంచు విజేందర్, సొసైటీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, నోడల్ అధికారి సత్యానందం, హసన్‌పర్తి, ఎల్లాపూర్, సీతంపేట, చింతగట్టు, అనంతసాగర్, మడిపల్లి సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు సలహాలు, సూచనలను తెలిపారు.

## ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

### ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు



**ప్రజాపక్షం / నర్సంపేట :** ఫెండింగ్ ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఫ్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు జీజుల సాగర్, సనత్‌కుమార్‌లు ప్రభుత్వాన్ని కోరారు. నర్సంపేట పట్టణంలోని ఎంఎల్‌ఏ క్యాంప్‌కార్యాలయంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఎంఎల్‌ఏ మాధవరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 20212024 సంవత్సరాల వరకు పెండింగ్‌లోనే స్కాలర్‌షిప్స్ ఉన్నాయని, దీంతో కళాశాలలు నడవడం కష్టంగా మారిందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలి



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ అన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ బదిలీలలో భాగంగా వరంగల్ జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ సత్య శారదాదేవిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి పనులపై, ప్రభుత్వం అందిస్తున్న నిధుల వినియోగంపై, ప్రజా సంక్షేమం కోసం అధికారులు చూపించాలన్నారు. అధికారులు ప్రజలకు అందించాల్సిన విధుల నిర్వాహణపై, నియోజకవర్గ అభివృద్ధిలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో నర్సంపేట ఎంఎల్‌ఏ మాధవరెడ్డి సూచనలతో అధికారులకు ప్రతి అడుగులో తోడుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పిలుపులను విజయవంతం చేసేందుకు అధికారులకు సహకరిస్తూ ముందుకు నడుస్తామన్నారు. ఈకార్యక్రమంలో నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దండెం రతన్ కుమార్, పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్ :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కోమటి బండ గ్రామానికి చెందిన ఉబ్బని అశోక్ మృతి చెందగా, మృతుని కుటుంబ సభ్యులకు రూ 2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో వివిధ సందర్భాలలో చనిపోయిన కార్యకర్తలకు అండగా ఉంటూ ఇప్పటివరకు రూ.7 కోట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటిసి డాక్టర్ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, నేతలు తూం శేఖర్ పటేల్, బొల్లారం ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, రావికంటి చంద్రశేఖర్ గుప్త, గొడుగు స్వామి, పాల రమేష్ గౌడ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** గత టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీ నేతలు ప్రజలు రైతులు కార్మికుల పై పెట్టిన వివిధ రకాల అక్రమ కేసులు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సాలార్ తండా ఉద్యమ కేసులో భాగంగా నేడు గిరిజన రైతులతో కలిసి కోర్టు హాజరైన సందర్భంగా పెరుగు కుమార్ రేషపల్లి నవీన్లు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ విధ్వంసకర పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులు అన్ని వర్గాల ప్రజలపై నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందన్నారు ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన తెలంగాణలో ఉద్యమాలను ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఇష్టా రీతిన అనిచివేసి వామపక్ష నేతలు, అన్ని వర్గాల ప్రజలపై కార్మికులపై కేసులు పెట్టి నిర్బంధాన్ని విధించిందన్నారు. అయినా ప్రజలందరూ వాటికి భయపడకుండా ఉద్యమాలు నిర్వహించి కేసీఆర్ను ఇంటికి పంపించిండ్రు అని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి పోలీస్ శాఖ తో మాట్లాడి అక్రమంగా నాటి ప్రభుత్వంలో పెట్టిన కేసులన్నీ ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నాడు నూతన కలెక్టరేట్ ఏర్పాటుకై సాలార్ తండా గిరిజన రైతుల భూములు నాటి ప్రభుత్వం అక్రమంగా లాక్కుంటుంటే ఉద్యమం చేశామని అన్నారు. సిపిఐ పోరాట ఫలితంగా గిరిజన రైతులకు ఎకరాకు 21 లక్షల నష్టపరిహారం అందించారని అన్నారు. నాటి కేసులో భాగంగా నేడు కోర్టుకు హాజరైనమని వారు తెలిపారు. హాజరైన వారిలో శివాజీ, మంగ్య బాలు, వీరు సురేందర్, వెంకన్నలు కోర్టుకు హాజరైనారు.

## యూనిట్ ఉత్పత్తిలో రాష్టంలోనే కెటిపిపి మొదటి స్థానం



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలం లోని చె ల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ విద్యుత్ ఉత్పత్తి లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు. దీంతో మంగళవారం కేటీపీపి సిఈ సిద్దయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఈ సిద్దయ్య మాట్లాడుతూ చరిత్ర లో 200 రోజులు నిర్విరామంగా ఉత్పత్తి చేసిన కెటిపిపి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం ఉద్యోగుల కృషి ఫలితమే అన్నారు. కేటీపీపీ రెండవ దశ 600MW యూనిట్ 200 రోజులు నిర్విరామంగా విద్యుత్ ఉత్పత్తిని సాధించి తెలంగాణ రాష్ట్రములో కేటిపిపి ని మొదటి స్థానం లో నిలబెట్టుటకు కష్టపడి భాగస్వామ్యులైన ప్రతి అధికారులకు, ఇంజనీర్లకు, అకౌంట్స్, ఫైర్ సెక్యూరిటీ స్టాఫ్, ఓఎం, ఆర్టిజన్ కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెండవ దశ సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రకాష్ నువ్వు అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు కూడా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ సూపరింటెండింగ్ ఇంజనీర్లు, అధికారులు, ఇంజనీర్లు ఉద్యోగులు కార్మికులు అర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ప్రభుత్వ సహాయం ఇవ్వండి



**ప్రజాపక్షం/నెక్కొండ :** రాష్ట్ర వ్యా ప్తంగా సహకార సంఘాల్లో మంగళవారం అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించాలనే ఆదేశంతో వ రంగల్ జిల్లా నెక్కొండ మండల సహకార సంఘంలో సంఘ అధ్యక్షుడు మారం రాము అధ్యక్షతన స ర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి హాజరయ్యారు. రైతు భరోసాపై రైతులు మాట్లాడుతూ బ్యాంకులకు అందుబాటులో ఉన్న సిబ్బందికి అవసరమని, ప్రభుత్వానికి అదనపు ఖర్చు ఇద్ది తగ్గించాలంటే వ్యవసాయేతర భూములకు రైతు భరోసా వర్తించకూడదని రైతులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. 1499 మంది రైతులు సహకార సంఘంలో రుణాలు తీసుకున్నారని ఈ రుణాలు మొత్తం రూ.9కోట్ల 25లక్షల మాఫీ కోసం సిఫారసు చేయడమైనదని అధికారులు తెలిపారు. నేటి సమావేశంలో రైతుల సలహాలు సూచనలను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కీరునాయక్, ఏడి నాగరాజు, జడ్పిటిసి లావుడ్యా సరోజన, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సహకార సంఘం డైరెక్టర్ రావుల హరీష్‌రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ మెండే వెంకన్న, సహకార సంఘం డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** రైతు భరోసా కల్పించేందుకు కొత్త ప్రభుత్వం రైతుల అభిప్రా సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార ఆడిట్ సభ్యుడు కరుణాకర్ హాజరై రైతులతో మాట్లాడారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు భరోసా కల్పించేందుకు జిల్లా స్థాయిలో రైతులతో అభిప్రాయ సేకరణ చేసి రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసా కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. సాగు చేస్తున్న భూములకు, ఐదెకరాల వరకు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని రైతులు రైతు అభిప్రాయ సేకరణలో తెలిపారని చెప్పారు. గత ప్రభుత్వాలయంలో రైతులకు రైతు భరోసా పెట్టుబడి సాయం కింద అందజేసిందని, కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక రైతు భరోసా పేరున ప్రజాభి సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. రైతుల సలహాలు సూచనల మేరకే రైతు భరోసా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిన్నం రెడ్డి, కౌడిపల్లి మాజీ సర్పంచ్ శివ ఆంజనేయులు, సిడిసి మాజీ చైర్మన్ దుర్గా రెడ్డి, సొసైటీ బ్యాంక్ సీఈవో దుర్గా గౌడ్, సొసైటీ డైరెక్టర్లు రైతులు ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/గణపురం :** నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో భాస్కర్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు మండల అధికారులు హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతున్నట్టు అయిన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, జడ్పిటిసి, ఎంపీపీ లకు సన్మాన కార్యక్రమం ఉన్నట్లు ఆయ న తెలిపారు.

## రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వం

### పిఎసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల మేలు కోరే ప్రభుత్వం ఉందని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి అన్నారు.గురువారం మండలకేంద్రం లోని ప్రామిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ అధికారి డి శైలజ ఆధ్వర్యంలో రైతు భరోసాపై సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహాదేవపూర్,పలిమెల మండలాలలకు సంబందించిన రైతులు,సంఘం సభ్యలతో పాటు ప్రజా ప్రతినిధులతో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఇందులో భాగంగా రైతులు సభ్యులు సలహాలు సూచనలతో పాటు అభిప్రాయాలను స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఇందులో భాగంగా సహాకార శాక కమీసణర్ఆదేశాల మేరకు దైతు భరోసాపై అభిప్రాయ సేకరణ నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాణీ బాయి,జడ్పిటీసి గుడాల అరుణ,సీఈఓ కుమ్మరి రాజబాపు,సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

## 4న మెగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/తొర్రూరు :** ఈనెల 4న మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఏ ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు తెలిపారు. మంగళవారం తొర్రూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, మన నాయకుడు దయన్న జన్మదినం సందర్భంగా తొర్రూరులో మెగా రక్తదాన శిభిరంతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు సమిష్టిగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తొర్రూరు జెడ్పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు కాలు నాయక్, రాయిశెట్టి వెంకన్న, కిషన్ నాయక్, తమ్మెర వీరభద్రారావు, తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, జైసింగ్, రాయిశెట్టి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/వెల్దుర్తిః** గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యా భోధన చేసిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించిన కృషి మారువ లేనిదని గుర్తు చేశారు. పాఠశాలలో పనిచేసిన 14 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బదిలీ తప్పని సరి అని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన విద్యార్థులకు ఉన్నత స్థాయికి చేరే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు

## ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులకు గురౌతున్నారని, జిల్లాలో ఎక్కడ చూసినా వేలాడుతున్న వైర్లు, లూ జు స్తంభాలు దర్శనం ఇస్తున్నాయని, అధికారు లు లోటు బడ్జెట్ అంటూ రైతులకు ఏ పని చేయ డం లేదని, అధికారులు నిర్లక్ష్యం వదిలి పని చె య్యాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు మండిపడ్డారు. మంగళవారం జెడ్పి చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ అధ్యక్షతన చివరి జెడ్పి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎ మ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవరెడ్డి, నారాయణఖేడ్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు సంజీవ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సిఇఒ ఎ ల్లయ్యలు హాజరయ్యారు. మేడ్చల్ విద్యుత్ జో న్‌లోకి వెళ్లిన సంగారెడ్డి జిల్లాలో ఉన్న విద్యుత్ ప రికరాల స్టోరేజ్ మెదక్ జిల్లాలో ఉండాలని, సిద్దిపేటకు తరలించవద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీ తా లక్ష్మారెడ్డి సమావేశంలో తీర్మానం చేయగా సభ్యులంతా ఆమోదం తెలిపారు. జిల్లాలో వేలాడుతున్న వైర్లు, విరిగిన స్తంభాలు ఉన్నాయని తెలిపారు. మిడిల్ పోల్స్ ఇవ్వడం లేదని, అన్నిచోట్లా స్తంభాలు కావాలన్నారు. నర్సాపూర్‌లో కొన్ని స బ్ స్టేషన్‌లు మంజూరు అయ్యాయని వాటిని ప్ర భుత్వం హోల్డ్‌లో పెట్టారని వాటిని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో ఎస్ఈ జానకి రాంకి సూచించారు. రైతులు ట్రాన్స్ఫార్మర్ కోసం ఎనిమిది నెలలుగా డిడిలు కట్టారు. ఇవ్వ డం లేదని మండిపడ్డారు. నారాయణఖేడ్ ఎమ్మె ల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ లో టు బడ్జెట్ అంటూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వస భ్య సమావేశాలకు ఎఇలు రావడం లేదని సభ దృ ష్టికి తీసుకువచ్చారు. చిలిపిచెడ్ ఎంపిపి, నార్సిం గ్ జెడ్‌పిటిసిలు మాట్లాడుతూ నర్సింగ్‌లో మిడిల్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను అడిగామని ఫలితం లేదన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో పడిపోయిన స్తంభాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్తంభాలను బిగించాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ట్రాన్స్ కో ఎస్ఈ జానకి రాం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పూర్తి స్థాయిలో చేస్తామన్నారు. జెడ్పి చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ శంకరం పేట పిహెచ్‌సిలో వీల్ చైర్, స్టెచ్చర్ కావాలని అడిగామని, మనోహరబాద్ పిహెచ్‌సిలో చైర్స్ లేవు, తుప్రాన్‌లో బ్లడ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని చెప్పామని అవి ఇప్పటి వరకు పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉండటం వల్ల పనులు జరుగలేవని ప్రభుత్వం నుంచి బడ్జెట్ మంజూరు కాగానే పూర్తి చేస్తామన్నారు. శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ డయాలసిస్ సెంటర్‌లో పే షంట్‌లు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నా రు. పారిశుద్ధ్యం సరిగ్గా లేదని డ్రైనేజీ వ్యవస్థ స రిగ్గా లేక పేషెంట్లు వాష్ రూంకు వెళ్ళలేక పోతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే సజీవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగ సొసైటీలో అవకతవకలు జరుగుతున్నాయని వరిలో తరుగు ఎక్కువ తీసుకున్నారని పెద్ద శంకరం పేట రైతులు చెప్తున్నారన్నారు. వరికి 4 కిలోలు, జొన్నలకు 8 కిలోల తరుగు తీస్తున్నట్లు చెప్తున్నారని సొసైటీ నిర్వాహకులుపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా శాఖ, పశుసంవర్ధక శాఖ లతో పాటు ఇతర శాఖలపై చర్చించారు. జడ్పీ చైర్మన్ తో పాటు ఎంపిపి లు,జడ్పీటీసీల పాలక వర్గం ముగియడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్‌తో పాటు సభ్యులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.




# ఉద్యోగం పేరిట మోసం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇద్దరు వ్యక్తుల నుండి రూ.4,15 లక్షలు వసూలు చేసిన సత్యనారాయణ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు మల్లారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ(50) అనే వ్యక్తి ప్రభుత్వ విద్యుత్ సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తానాని చెప్పి డబ్బులు తీసుకోవడంతో ఇద్దరు బాధితులు వరప్రసాద్, అశోక్ లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ కింద చీటింగ్ కేసు నమోదు చేసినట్లు అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి పేర్కొన్నారు. సత్యనారాయణ వద్ద టీవీ5 ఐడెంటి కార్డు, యాంటీ కరప్షన్ ఇంటలిజెంట్ కమిటి ఐడి కార్డు, మరో రెండు రకాల ఐడి కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సత్యనారాయణ బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు.

# దళితుల సమగ్ర అభివృద్ధి, రక్షణలపై అసెంబ్లీలో చర్చించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణ లపై అసెంబ్లీ లో చర్చించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ డిమాండ్ చేశారు. మంగళవారం నిజాంపేట మండలం కేంద్రంగా పెద్దమ్మ గుడి ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చెస్తామని ఎన్నికల మ్యానిపెస్టోలో హామి ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పధకం స్థానం లో అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చెస్తామన్నా హమి హమిగా నే మిగిలిపొయిందన్నారు. అంబేద్కర్ ఆభయ హస్తం పధకానికి మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని సంజీవ్ డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని,ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను విభజించి ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చెస్తామనె హమిని నిలబట్టుకొవాలని ఎస్సీ, ఎస్టీ లపై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకొవాలని సంజీవ్ కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, రవి, బుర్రయ్య, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెమో 1334ను ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** అంగన్‌వాడీ టీచర్స్‌కు ఒక లక్ష, ఆయాలకు కేవలం రూ.50వేలు చెల్లించి రిటైర్‌మెంట్ చేస్తున్నామని రేపటి నుండి అంగన్‌వాడీ సెంటర్‌కు రావద్దని జూన్ 29న జారీ చేసిన మెమో నంబర్ 1334ను వెంటనే రద్దు చేయాలని, జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు పెద్దయెత్తున మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడ కూర్చున్నారు. ఆ సమయంలో మంత్రి సీతక్క లేకపోయిన ఫోన్‌లో స్పందించి యూనియన్ నాయకులతో మాట్లాడుతూ ఆ మెమో నాకు తెలియకుండా వచ్చిందని తప్పనిసరిగా టీచర్‌కు రెండు లక్షలు, ఆయాకు ఒక లక్ష రూపాయలు ఇచ్చి రిటైర్‌మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. సీతక్క హామీతో వెనుదిరిగిన అంగన్‌వాలు ఐసిడిఎస్‌డి డబ్ల్యూఓ స్వర్ణలత, కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఎండి దావూద్, రత్నం రాజేందర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు10వేల మంది పనిచేస్తున్నారని అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ జివోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె సరోజన, కె సమ్మక్క, పద్మారాణి, ప్రేమకుమారి, జమున రాణి, రేణుక, వెంకటరమణ, భాగ్యలక్ష్మి, మోక్షరాణి, సరిత, రమాదేవి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వరదలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టునగర్ గ్రామంలో మంగళవారం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంచే ప్రత్యేకమైన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రాజెక్టునగర్ గ్రామంలో గత సంవత్సరం జూన్ 27వ తేదీన వచ్చిన వరద ముంపును దృష్టిలో ఉంచుకొని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం వరదలు వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై గ్రామస్తులకు ప్రత్యేకంగా విశ్లేకరించారు. ప్రజలకు వివిధ రకాల ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రకృతి వైపరీత్యాలతో జరుగు ప్రమాదాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో గోవిందరావుపేట తహసీల్దారు సృజన్‌కుమార్, పస్రా గ్రామ ఎస్ఐ కమలాకర్, సాజిదా బేగం, ఎన్‌డిఆర్‌ఎఫ్ భూపేంద్రకుమార్, ఫైర్ డిపార్ట్‌మెంట్, అటవీశాఖ డిపార్ట్‌మెంట్ ప్రాజెక్టు గ్రామ మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక మాతా అభిషేకం

**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పంటలు సుభిక్షంగా పండి అందరు చల్లగా ఉండాలని పాల్వంచ లలిత పాపగౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 25వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ లలిత పాపగౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, సంజీవ్ రావు, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రితిన్, పెంటమ్మ, యాదమ్మ, లక్ష్మి, లావణ్య,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం

## నాయిబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్వాల్ యాద నరెందర్

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని, ఆశించే స్థాయినుంచి శాసించే స్థాయికి ఎదిగితేనే కుల సంఘీయులు నేటి సమాజంలో నిలదొక్కుకుంటారని అయితే రాజకీయాలకోసం సంఘీయులలని కొందరు వ్యక్తులు మోసం చేస్తూ పబం గడుపుకుంటున్నారని అలా చేయొద్దు అని, అందుకనే రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగాన ఒకేకులం ఒకే సంఘంగా ఏర్పడాలని సిద్దిపేట జిల్లా నాయిబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరెందర్, ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్‌లు పేర్కొన్నారు. మంగళవారం ధూల్మిట్ట మండలకేంద్రంలో మండల అధ్యక్షులు కొండూరి అరవింద్ అధ్యక్షతన జరిగిన మండల సమావేషంలో జిల్లా నూతన కమిటీ పాల్గొని మాట్లాడుతూ... వైద్యవృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన వృత్తిగా, నేటి డాక్టర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని, ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే తమ నాయి బ్రాహ్మణులకు నేడు భరోసలేని జీవితాలు జడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉధ్యోగాలలో అంగన్‌వాడి, ఆశ కార్యకర్తలుగా, ఎఎన్ఎంతో పాటుగా పలు ఉధ్యోగాలలో తమ నాయి బ్రహ్మణ మహిళలకు మెదటి ప్రాధాన్యత అవకశాలను కల్పించాలని జిల్లా నాయకులు ముక్త కంఠంగా కోరారు. అలగే ప్రభుత్వాలు గర్తించిన దేవాలయాల్లో పాలకవర్గం సభ్యులుగా అవకాశాలను కల్పించాలని, అలాగే కల్యాన కట్టలో పుట్టువెంటుకలను తీస్తున్న వారికి ఉధ్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కొమురవెల్లి దేవస్థానం వద్ద నాయిబ్రహ్మణ ధర్మ సత్రం ఏర్పాటు చేయాలని వారు కోరారు. పక్కన ఉన్న రాష్ట్రాలలో నాయిబ్రాహ్మణులకు పలు విధాలుగా ప్రభుత్వాలు ఆదుకోంటూ, ప్రభుత్వం ప్రత్యేక్షంగా పరోక్షంగా చట్టసభల్లో అవకాశాలను కూడ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడ ఇక్కడి ప్రభుత్వం తమ కులంకు ఆర్థిక భరోసాతో పాటుగా, రాజకీయంగా నామినేట్ పధవులు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఇప్పటికైనా నాయిబ్రాహ్మణ కులస్థులు, గ్రూపులు కాకుండా ఐక్యతతో ఒకే కులం ఒకే సంఘం ఒకే నాయకత్వం దిషగా అడుగులు వేయాలని, సమస్యల సరిష్కారానికి కృషిచేయాలని జిల్లానాయకులు కోరారు. రాష్ట్రంలోని అనేక సంఘాలను ఒకే తాటిపైకి తీసుకరావడానికి సిద్దిపేట జిల్లా సంఘం ఆదర్శంగా నిలువడానికే, నేడు రాష్ట్ర నాయకత్వాలతో సంబందం లేకుండా స్వతంత్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం పూర్తి చేసినట్లు గౌరవ అధ్యక్షులు అల్వుల స్వామి, ఉపాధ్యక్షులు సింగిరాల శ్రీనివాస్, సలహాదారులు సింగిరాల కనుకయ్య, జిల్లా కొశాధికారి కొండూరి రాజ్‌కుమార్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు కొహెడ మండల అధ్యక్షులు సంగెం శ్రీనివాస్, సలహాదారులు శ్రావణపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ మహేందర్, ధూల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి కొండూరి తిరుపతి, నాయకులు కొండూరి సత్తయ్య, పందిళ్ల శ్రీనివాస్, రమేష్, యాదగిరి, తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విధ్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫాంలను ఉపాధ్యాయులతో కలసి పీఏసీఎస్ ఛైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను అందరు సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. పాఠశాలలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, తన వంతు సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల దుర్గారెడ్డి, బొల్లారం కుమార్, గంపల శ్రీనివాస్, అచ్చంపేట శ్రీనివాస్, వీరబోయిన భిక్షపతి, సాయిరాం, భానుప్రకాశ్, మల్లేశ్, రమేశ్, సత్యనారాయణ, శ్రీధర్ తదితరులు ఉన్నారు.